# 9

# ప్రభురాత్రి భోజనం

యేసు యొక్క భక్తిలో ప్రభురాత్రి భోజనానికి కేంద్ర స్థానముంది. ఆ రాత్రి భోజనం ఒక సాధారణమైన సంభవపు దృశ్యంలో పెట్టబడినా, దాని ఉద్దేశము, స్వభావము, ఆచరించవలసిన కాలము అనేవాటికి సంబంధించి వివాదం రేగింది. క్రొత్త నిబంధన దీన్ని "పాలుపుచ్చుకొనుట" లేక "పంచుకొనుట" (1 కొరింథీయులకు 10:16), "ప్రభువు బల్ల" (1 కొరింథీయులకు 10:21), "ప్రభురాత్రి భోజనము" (1 కొరింథీయులకు 11:20), మరియు "రొట్టె విరుచుట" అని సూచించింది (అపొస్తలుల కార్యములు 2:46; 20:7; 1 కొరింథీయులకు 10:16; ఒకవేళ లూకా 24:30, 35; మత్తయి 26:26; మార్కు 14:22; లూకా 22:19లను కూడ చూడు).

ఆయా లేఖన భాగాలలో "రాత్రి భోజనం" (యోహాను 12:2; 1 కొరింథీయులకు 11:21) మరియు "రొట్టె విరుచుట" (అపొస్తలుల కార్యములు 2:46; 20:11; 27:35 చూడు) సాధారణమైన భోజనంగా సూచించబడింది. ప్రభురాత్రి భోజనం అనేది ఎప్పుడు ఉద్దేశింపబడిందో దాన్ని సందర్భమే తీర్మానిస్తుంది. "రొట్టె విరుచుట" ప్రభురాత్రి భోజనమనే అర్థం వచ్చునప్పుడు (అపొస్తలుల కార్యములు 2:42) మామూలు గ్రీకు ఆర్టికల్ "the" ఉపయోగించబడింది. "The రొట్టె విరుచుట" ప్రత్యేకించిన రొట్టె విరుచుట, అది ప్రభువు యొక్క రొట్టె విరుచుట, సాధారణమైన భోజనం కాదు.

"ప్రభువు యొక్క" (గ్రీకు.: *kuriakos*) అనేది షష్ఠీ విభక్తి నామవాచకం కాదు, అంటే, ప్రభువుకు చెందినది (సొంతం) అనే అర్థం కాదు. కాని అది ఒక విశేషణం, "ప్రభువు" యొక్క అంటే, "ప్రభువు గౌరవార్థం" అని సూచిస్తుంది (1 కొరింథీయులకు 11:20). ఇది మన "కొలంబస్ దినం" మరియు "అనుభవశాలుల దినం" అనేదానికి పోల్చవచ్చు, అది క్రిస్టాఫర్ కొలంబస్‌ను, యుఎస్ అనుభవశాలులను ఘనపరచడానికి ప్రత్యేకించిన దినం. అదే ప్రయోగం ప్రకటన 1:10లో కన్పిస్తుంది, అక్కడ *kuriakos* అనేది ప్రభువు గౌరవార్థమైన దినముగా మార్పు చేయబడింది. *Kuriakos* అనే ఈ ప్రయోగానికి ఆ దినము మరియు ఆ "రాత్రి భోజనం" రెండును ప్రభువు గౌరవార్థం ఉంచాలి అని అర్థం. ఈ విధంగా అది "రాజ్య సంబంధమైన"[1] దినముగాను, "సామ్రాజ్య సంబంధమైన" భోజనంగాను సూచింపబడనగును. ఆయన ప్రత్యేకమైన దినముగాను, భోజనంగాను క్రీస్తువారి గౌరవార్థం యివి ప్రత్యేకించబడ్డాయి.

ఆయన అప్పగింపబడిన రాత్రి పెద్ద మేడ గదిపై యూదుల పస్కా పండుగను ప్రభువు తన పండ్రెండు మంది అపొస్తలులతో కూడ ఆచరించుతుండగా ప్రభురాత్రి భోజనము స్థాపించబడింది (మత్తయి 26:17–28; మార్కు 14:12–24; లూకా 22:15–20; 1 కొరింథీయులకు 11:23–25). పస్కాకును, ప్రభురాత్రి భోజనానికిని అనేక

సమాంతరాలు ఉన్నందున దాన్ని ఆయన ఆ సమయంలో స్థాపించియుండవచ్చు. మన పస్కా పశువైన యేసుకు (1 కొరింథీయులకు 5:7బి) పస్కా ఛాయయైయుంది.

## రాత్రి భోజనపు ఆచరణ

ప్రభురాత్రి భోజనం (1 కొరింథీయులకు 11:20) ప్రభువుచే బహు ప్రత్యేకంగా అధికార మొసగబడినదై, ఆయనచే నియమించబడినదై, ఆయన గౌరవార్థం నిలిచినదై, తక్కిన భోజనములన్నిటికంటెను వ్యత్యాసమైనదైయుంది. ఆయన తన ఆత్మసంబంధమైన దేవత్వపు స్వభావాన్ని విడిచి మానవ భౌతిక స్వభావాన్ని ధరించినదానికి రొట్టె, ద్రాక్షారసములు భౌతిక గురుతులుగా నిలిచియున్నట్టు మనకు జ్ఞాపకం చేయాలి (ఫిలిప్పీయులకు 2:7; హెబ్రీయులకు 2:14). మానవ దేహములో ఆయన దైవమైయున్నాడు (మత్తయి 1:23; యోహాను 1:14; కొలొస్సయులకు 1:22). రొట్టె ద్రాక్షారసములను ఆయన తన శరీర, రక్తములుగా సూచించారు (మత్తయి 26:26–28). అవి ఆయన శరీరము, రక్తము అన్నట్టుగా మనం వాటిని గౌరవించేలా (యిలా సూచించారు).

ఒక శరీరం (1 కొరింథీయులకు 10:16), సంఘం (ఎఫెసీయులకు 1:22, 23)చే యేసు శరీర రక్తములలో ప్రభురాత్రి భోజనము “పంచుకొనుట,” “పాలుపొందుటయని” (గ్రీకు.: *koinonia*) పౌలు తెలిపాడు. రొట్టెను తిని, పాత్రలోనిది త్రాగడం అనే భౌతిక కార్యం ద్వారా పాలుపొందడం అనేది జరుగుతుంది. మనం దీన్ని చేస్తుండగా, యేసును గూర్చిన ఈ క్రింది వాస్తవాలను గూర్చి ఆలోచింపవలసియుంటుంది: (1) ఆయన పరలోకమునుండి దిగి వచ్చిన దేవుని కుమారుడు. (2) మనం ఎరిగిన జీవితాన్ని అనుభవించడానికి, ఆత్మ జీవియైయుండి, మానవ రక్త మాంసాలలో పాలివాడైయ్యారు. (3) తన మరణంలో మన పాపాన్ని ఆయన మీద వేసికొన్నారు. (4) ఆయన మరణంలో తన రక్తము మన పాపముల కొరకు పోయబడింది. (5) సిలువలో ఉండగా ఆయన వస్త్ర హీనుడుగా చేయబడి మన మేలు కొరకు సిలువపై ఆయన అవమానంనొందాడు. (6) ఆయన సమాధి చేయబడి మృతులలోనుండి లేపబడ్డాడు. (7) ఆయనతో మనం ప్రీతితో సహవాసం చేయ చూస్తుండగా, ఆయన పరలోకంనుండి కనిపెడుతున్నాడు. (8) ఆయన పరలోకమునకు వెళ్లి రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను పట్టాభిషేకం చేయబడ్డాడు. (9) ఆయన తిరిగి వస్తారు. (10) ఆయన చేసినది ప్రతిదీ మనలను ప్రేమించినందుననే చేశారు.

ఆయన జ్ఞాపకార్థంగా అందులో పాల్గొనుటలోని మన బాధ్యత యేసుని ధ్యానించుట (1 కొరింథీయులకు 11:24, 25). మన దృష్టి రొట్టె మీద గాని, ద్రాక్షారసం మీద గాని లేక మనతో పాలుపుచ్చుకొనేవారి మీద కాదు గాని, రొట్టె ద్రాక్షారసంలచే ఎవరు సూచింపబడుచున్నారో ఆ యేసుపైననే ఉండాలి. అందులో పాలుపొందడంలో మన ఉద్దేశము యేసు యొక్కయు, ఆయన బలి యొక్కయు గొప్పతనం మన కొరకైన ఆయన ప్రేమ, మన సొంత ఆత్మ సంబంధమైన అవసరత ఆయనతో గల సహవాసంతో వచ్చే ఆత్మ సంబంధమైన నూతనత్వము అనేవాటిని గూర్చి మనం ఆలోచిస్తూ ఉండాలి.

అయోగ్యంగా తినేవారు ఆత్మసంబంధమైన బలహీనులు అవుతారు గనుక (1 కొరింథీయులకు 11:30), ఆ భోజనంలో సరిగా పాలు పొందటంనుండి ఆత్మ సంబంధమైన బలము రావాలి. కలిసి మనము ఒకరితోనొకరము పంచుకొనుచుండగా మనం యేసుతో పాలుపొందువారమై ఉంటాం. యేసు యొక్క శరీర రక్తములు అనేవాటికి భౌతికమైన గుర్తులు గల ఆయన శరీర రక్తము ఆత్మసంబంధంగా పాలుపొందినప్పుడు మాత్రమే ప్రభురాత్రి భోజనము సరిగా చేసినట్టు అవుతుంది.

ఆచారముగా, సాధారణమైన భోజనముగా లేక కేవలము ఒక అలవాటుగా ప్రభురాత్రి భోజనములో పాల్గొనేవాడు దానితో సంబంధించిన ప్రాధాన్యతను ఆలోచిస్తున్నవారు కారు. యేసు బలిపై వారి దృష్టి కేంద్రీకరించలేదు గనుక సందర్భమునకు తగిన విధంగా కాకుండ ఆ భోజనము చేసేవాడు తీర్పుకు ("శిక్షావిధి కలుగుటకు"; KJV) తింటున్నారు (1 కొరింథీయులకు 11:27-29).

"అయోగ్యముగా" అనే మాటను ఉపయోగించడంలో, పౌలు తినే వ్యక్తి యొక్క యోగ్యతను గూర్చి ఆలోచించుట లేదు, కాని ఆ భోజనము చేయబడే విధానాన్ని చర్చిస్తున్నాడు. క్రీస్తు బలియాగానికి ఎవడును యోగ్యుడు కాడు. మన బలహీనమైన విధానంలో తగిన గౌరవము మన మా రొట్టె ద్రాక్షారసములు తీసికొనుటలో భయ భక్తి కనుపరచవలసినవారమై ఉన్నాము. ఈ భోజనంలో యేసుపై దృష్టి నిలపడంలో మనం తప్పిపోయినట్టయితే, మనం దానిలో "అయోగ్యంగా పాలుపొందుతున్నాం."

మన స్వపరీక్షలో ఉద్దేశం (1 కొరింథీయులకు 11:28) మన జీవితాలకు విలువ కట్టడం కాదు, మనం దాన్ని తినుటకు తగినవారమా అని నిర్ణయించడానికి, లేక ఈ వారంలో మనం పాపాలు చేసేమా అని చూడడానికి కాదు. మన జీవితాన్ని గూర్చి ఆలోచించడం గాని, మన ఆత్మసంబంధమైన అభివృద్ధిని పునరాలోచన చేయడంగాని లేక మన గత తప్పులను గుర్తు చేసికోమని గాని ఉపదేశించబడలేదు. ప్రభురాత్రి భోజనము తింటానికి పాప రాహిత్యం యోగ్యత కాదు. అలాగైతే తింటానికి ఆయన ఎవనినీ అనుమతించడు. తప్పు అనేదాన్ని చేయకుండటం వల్ల పాపము చేయనివారు ఎరిగిన మేలు చేయకుండుటవలన పాపము చేయవచ్చు (యాకోబు 4:17).

మానవులంగా, మనకు కొన్నిసార్లు కనిపించేవాటితో గుర్తు చేయటం అవసరం కావచ్చు. తాను మరణించడానికి కొంచెం ముందుగా తన మనుమడికి ఒకడు తన జేబు కత్తినిచ్చాడు. ఆ బాలుడు దాని చూచిన ప్రతిసారి తన తాతను జ్ఞాపకం చేసికొన్నాడు. అలాగే, రొట్టె ద్రాక్షారసములు యేసును మనకొరకైన ఆయన బలిని మనం జ్ఞాపకం చేసికోవాలి. ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడం ద్వారా యేసు మరణంనందును, ఆయన మరు రాకయందును మన విశ్వాసాన్ని మనం లోకానికి చూపుతాం (1 కొరింథీయులకు 11:26). రొట్టె, ద్రాక్షారసాల్లో వాటి గౌరవం కోసం మనం పాల్గొనం - ఎందుకంటే అవి అపవిత్రమైనవి కావు - అవి దేన్ని సూచిస్తున్నాయో యేసు శరీర రక్తముల గౌరవం కొరకు పాల్గొంటాం.

## తిని, త్రాగేది ఎవరు?

కథోలిక్ సంఘంలో, అత్యధికమైన పూజల్లో, సాధారణమైన ప్రజల దగ్గరనుండి ద్రాక్షారసము తీసివేయబడుతుంది; ప్రీస్టులు మాత్రమే దాన్ని త్రాగుతారు. వాస్తవానికి, క్రీస్తు శరీరములోని ప్రతి సభ్యునికి ప్రభురాత్రి భోజనములో పాలుపొందే హక్కుంటుంది (1 కొరింథీయులకు 10:16, 17). అందరు పాపము చేసినందున (రోమా 3:23), ప్రభువు భోజనము పాపము లేని ప్రజలకు భద్రం చేయబడి ఉంచలేదు. క్రీస్తులోనికిని, ఆయన శరీరములోనికిని బాప్తిస్మం పొందుటవలన క్రీస్తు రక్తంచే కడుగబడిన పాపులకు ఆ భోజనం ఏర్పాటు చేయబడింది (1 కొరింథీయులకు 12:13; గలతీయులకు 3:27). యేసు మన కొరకు చేసిన ఆ మహా గొప్ప త్యాగమును గుర్తించిన క్రైస్తవులకు సహాయము చేయుటకు రొట్టె ద్రాక్షారసములు యివ్వబడ్డాయి.

హెబ్రీయులకు 13:10 యిలా అంటుంది, "మనకొక బలిపీఠమున్నది; దాని సంబంధమైనవాటిని తినుటకు గుడారములో సేవచేయువారికి అధికారము లేదు." ఈ లేఖన భాగం ప్రభురాత్రి భోజనాన్ని సూచించవచ్చు, సూచించకను పోవచ్చు. ఎలాగైన, కొందరు తినలేనివారున్నారు కాని తింటానికి కొందరికి హక్కు లేదని యిది చెప్పుట లేదు. దేవుని కుటుంబంలో ఉన్నవారే ఆయన బల్లయొద్ద తినడానికి హక్కు గలవారై ఉంటారు. సున్నతి పొందని అన్యుడెవడును పస్కాను భుజింప వీలుండదు (నిర్గమకాండము 12:43–45, 48). సున్నతి పొందిన అన్యుడు పాల్గొన పాత్రుడైయుంటాడు (సంఖ్యాకాండము 9:14 చూడు). పస్కా ప్రభురాత్రి భోజనము కాదు కాని పస్కాకు సంబంధించిన సూత్రం దేవుని ప్రజలకు ఏర్పాటైన దానిలో పాలుపొందు హక్కు ఆ ప్రజలకే ఉంటుందని అది సూచిస్తుంది. క్రీస్తు శరీరమైయున్న క్రైస్తవులే ప్రభురాత్రి భోజనాన్ని తింటానికి హక్కు గలవారైయుంటారు (1 కొరింథీయులకు 10:16, 17).

ఒకే శరీరము యొక్క అవయవములుగా భావించినవారికి మాత్రమే క్రైస్తవులు ప్రభురాత్రి భోజనాన్ని యివ్వాలా? అంటే క్రైస్తవులు "క్లోజ్డ్ కమ్యూనియన్" ఆచరించాలా? ఆలాటి ఆజ్ఞ బైబిల్లో కనుపించదు. ఒకవేళ శ్రేష్ఠమైన విధానం ఏమైయుండవచ్చునంటే – క్రీస్తు శరీరములోని సభ్యులు, ఆ ఒక్క శరీరములోనికి బాప్తిస్మం పొందినవారు (1 కొరింథీయులకు 12:13), దీనిని తినే హక్కుగలవారైయుంటారు అని కూడివచ్చిన సభవారికి ఉపదేశించాలి. ప్రతి వ్యక్తి "తన్నుతాను పరీక్షించుకోవలెనని" (1 కొరింథీయులు 11:28), ప్రభురాత్రి భోజనంలో పాలుపొందే ఉద్దేశము, విధానములను గూర్చి హెచ్చరించవచ్చు.

## మనము తిని, త్రాగవలసినదేమి?

రొట్టెను తిని, ద్రాక్షారసము త్రాగవలెనని యేసు తన అనుచరులకు తెలిపారు (మత్తయి 26:26–28; మార్కు 14:22–24; లూకా 22:19, 20; 1 కొరింథీయులకు 11:23–25). దీనికి మించింది గాని లేక తగ్గించడం గాని చేయడం యేసు ఉపదేశాన్ని ఉల్లంఘించినట్టే. యేసు ఉపదేశించిన ఒకే భోజనం పులియని రొట్టె ఆయన ఉపయోగించిన పానము ద్రాక్షల రసము. అది మద్యమని పిలువబడలేదు. కనుక అది

మత్తు కలిగించని రసము అని అర్థం కావచ్చు. మరియొక రొట్టెగాని లేక రొట్టెకు ఏదైన చేర్చిగాని ఒక వ్యక్తి ఉపయోగించినట్లయితే, యేసు బోధించినదాన్ని దాటి వెళ్లిపోతున్నాడు. అలాగే, వేరొక రసము కాని ద్రాక్షల రసమునకు యింకొక రసము కలిపినట్టయితే, యేసు యొక్క అధికారము లేకుండ అతడు జరిగిస్తున్నాడు.

మార్మోను సంఘము ద్రాక్షల రసమునకు బదులు నీళ్లను వాడుతారు. మరికొందరు ద్రాక్షల రసానికి యితర రసాలు చేర్చారు, యితర లేక మరొక రసాన్ని ఉపయోగించారు, సాఫ్ట డ్రింక్స్‌ను బదులుగా ఉంచారు. క్రీస్తు ఏమాజ్ఞాపించాడో దాన్ని అక్రమంగా మార్చి ఆయన అధికారాన్ని వీరు ఉల్లంఘించినవారౌతారు. ద్రాక్షల రసానికి కొందరు నీళ్లు కలుపుతారు. ఇది జ్ఞానం కాకపోవచ్చు; కాని నీళ్లు కలిపిన, అది యింకను ద్రాక్షల రసమే, అది అలా ఉండగా మరొక రసాన్ని దాంతో చేర్చడమంటే రెండు రసాలు దానిలో ఉన్నాయని అర్థం. ఇతర భోజనాలు గాని, రసాలు చేర్చడం గాని ఆయన ప్రత్యేకించి చూపించిన గురుతులకు యితర వస్తువులను బదులుగా పెట్టడంగాని యేసు ఆజ్ఞలలో యే అధికారమును లేదు. అలా చేసేవారు, ఎవరికి సర్వాధికారం యివ్వబడిందో ఆయనచే ఆజ్ఞాపింపబడినవాటిని చేయువారు కారు (మత్తయి 28:20).

"నా శరీరము నిజమైన ఆహారమును నా రక్తము నిజమైన పానమునైయున్నది" అని ఆయన చెప్పినప్పుడు యేసు అక్షరార్థంగా మాట్లాడారని కొందరు తీర్మానించారు (యోహాను 6:55). యూదులు ఆయనను అక్షరార్థంగా తీసుకొన్నందున వారు అభ్యంతరపడ్డారు. ఆయన అలంకార రూపంగా మాట్లాడుతున్నట్టు ప్రదర్శించడం వల్ల ఆయన ఏమి ఉద్దేశించాడో తెలిపాడు: "ఆత్మయే జీవింపచేయుచున్నది; శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి" (యోహాను 6:63). యేసు దేహములోని ఒక ముక్క తిని ఆయన రక్తము త్రాగినంత మాత్రాన ఏ లాభము ఉండదు. ఆయననుండి వచ్చే ఆత్మసంబంధమైన జీవము ఆయన మాటల ద్వారా వచ్చింది (యోహాను 6:63; 1 పేతురు 1:23). ఆయనయందు నమ్మికయుంచుట ద్వారా ఆత్మసంబంధంగా ఆయన శరీరము తిని ఆయన రక్తము త్రాగడం. యిలా చేయడం వల్ల మనకు జీవముంటుంది (యోహాను 3:36; 6:47).

## ఏ విధంగా తిని, త్రాగాలి?

### క్రమమైన విధంగా

ఆరాధన సమయంలో ఎప్పుడు ప్రభురాత్రి భోజనం చేయాలో అనేదానికి సంబంధించి క్రొత్త నిబంధన ఏమియు బయలుపరచలేదు. ఆరాధనా క్రమానికి సంబంధించి ఏదియెలాగున్నా, పాలించే కొన్ని సూత్రాలను బైబిలు యిస్తుంది. "సమస్తమును క్రమముగాను మర్యాదగాను జరుగనియ్యుడి" (1 కొరింథీయులకు 14:40). పలు కార్యక్రమాలు ఒకే సమయంలో జరుగుతున్నట్టు అయితే, ఒక కార్యము మరొక దానితో జోక్యం కలిగించుకొంటుంది. పౌలు యిలాగన్నాడు: "భాషతో ఎవడైనను మాటలాడితే, ఇద్దరు అవసరమైనయెడల ముగ్గురికి మించకుండ, వంతులచొప్పున

మాటలాడవలెను, ఒకడు అర్థము చెప్పవలెను" (1 కొరింథీయులకు 14:27; 29–31 వచనాలను కూడ చూడు).

The Greek *taxis* ("క్రమముగా, మర్యాదగా"; 1 కొరింథీయులకు 14:40) "ఒకదాని వెంట ఒకటి సంగతులను అమర్చుట ఒకదాని తరువాత ఒకటి స్థిరపరచుట/ క్రమము ... క్రమమైన విధానము ఒకదాని తరువాత ఒకటియై ఉండవచ్చు" అని ఉపయోగింపబడింది.[2] ఒక కార్యము మరొక కార్యము మీద పడకుండ, ఒకదానికి మరొకటి అంతరాయము కలుగజేయకుండ ఉండాలి అని పౌలు కొరింథీయులను హెచ్చరించాడు. ఒక కార్యము తరువాత మరొక కార్యముగా సమస్తమును క్రమముగాను, మర్యాదగాను జరిగించాలి.

ఇద్దరు మనుష్యులు ఒకేసారి ప్రసంగించడం అనేదాన్ని ఈ సూత్రము బహిష్కరిస్తుంది. ఒక మనుష్యుడు ప్రార్థనలో నడిపించుచుండగా లేక సంఘము ప్రభురాత్రి భోజనము ఆచరించుచుండగా మరొకడు ప్రసంగించకుండ ఇది నిరోధిస్తుంది. స్థానికంగా సంఘము పాటలు పాడుచుండగా ప్రసంగీకులు ప్రసంగించకూడదు. ప్రభురాత్రి భోజనము ఆచరించుచుండగా పాట పాడడానికి అదే సూత్రం వర్తిస్తుంది. యేసును, తమకొరకు ఆయన చేసిన త్యాగమును, ఆయనతో తమకున్న సంబంధాన్ని ధ్యానించడానికి సభ్యులకు సమయం యివ్వడానికి రాత్రి భోజనం ఉద్దేశించబడింది.

ప్రతి క్షణము కార్యకలాపములతో నింపబడాలి. నెమ్మదియైన ఏ క్షణాలైన తొలగించబడాలి అని తలంచే మన ప్రస్తుతపు సమాజపు ఆలోచనలను బట్టి ప్రభురాత్రి భోజనం చేస్తుండగా పాటలు పాడడం అనే ఆలోచన ఒకవేళ లేచియుండవచ్చు. ప్రభురాత్రి భోజన సమయంలో పాలుపొందే ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా దానిలో నిమగ్నమైయుండాలని గ్రహింపులేక ఆరాధనను అమర్చేవారు ఇలా చేయవచ్చు అనేది మరొక కారణం కావచ్చు. స్థానిక సంఘంలోని ప్రతి ఒక్కరికి తన సొంత ఆత్మ సంబంధమైన బలమును పొందుటకు గాను ఈ రాత్రి భోజనములో నిమగ్నం కావాలి. రాత్రి భోజన సమయంలో యేసుతో జరుగవలసిన వ్యక్తిగతమైన సంబంధం సభ్యులందరికిని ఏ పాటయు ప్రసాదించదు.

ఈ హేతువుచేత, ఈ సమయంలో పాట పాడటం ఆరాధకునికి సమస్య కలిగిస్తుంది. అతడు పాట యొక్క మాటల మీద దృష్టి నిలిపినట్టయితే యేసు యొక్క శరీర రక్తములును, యేసుతో తన సహవాసము సొంతగా ధ్యానం చేయుటయందు అతడు నిమగ్నం కాలేదు. ప్రభువు శరీర రక్తాలపై అతడు దృష్టి నిలిపినట్లయితే, పాట యొక్క మాటలను అతడు వెంబడించలేదు. ప్రభురాత్రి భోజన సమయంలో స్థానిక సంఘం పాట పాడడం అనేది ప్రభువు శరీరమని "వివేచించడానికి" లేక "ఆలోచించుటకు" (గ్రీకు.: *diakrino*) చూచే ఆరాధికుల ధ్యానానికి అంతరాయం కలిగిస్తుంది (1 కొరింథీయులకు 11:29).

ప్రభురాత్రి భోజనము ప్రభువు శరీర రక్తములలో పాలుపొందుతూ సహవాసము కలిగియుండుటయే అవుతుంది (1 కొరింథీయులకు 10:16). ఒకేసారి కార్యకలాపాలు ఏకీభవంగా ఆచరించినప్పుడు అవి భంగపరచేవిగా ఉంటాయి. మరియు ఈ పాలుపొంపులులోనుండి ఆరాధకుని ప్రక్కకు మళ్లిస్తాయి. పౌలుచే ఉపదేశింపబడిన "క్రమము, మర్యాద" అనేదానికి ఇది ఉల్లంఘనమౌతుంది. పాటలు పాడడం ప్రభురాత్రి

భోజనము అనేవి ఒకేసారి జరగడం అయితే అవి ఒకదానికొకటి అంతరాయం కలిగిస్తాయి. ఇది కానుకల విషయంలో నిజమైయుండనవసరం లేదు. ఇచ్చే సమయంలో ప్రత్యేకమైన దృష్టి, నిగా అవసరం లేదు. స్థానిక సంఘం పాడుతున్నప్పుడు ఇచ్చువాని ఆరాధనకు అంతరాయము కలుగదు.

స్థానిక సంఘము యొక్క ఆరాధనా కూడికలు అర్థ సహితమైనవిగా చేయ జూడడంలో ఏ తప్పు లేదు. ఏదియెలాగున్నా, అలా చేయడంలో, క్రొత్త నిబంధన ఉపదేశం యొక్క కొలపరిమాణాల్లో సమస్తమును క్రమముగాను, మర్యాదగాను జరుగవలసియుంటుంది. యేసు శరీర రక్తములలో పాలుపొందుతుండగా, యేసుతో తమకున్న బాంధవ్యం మీద దృష్టి నిలిపే ప్రయాసకు అంతరాయం కలిగించేది ఏదియు సంకల్పించకూడదు.

## ఏ క్రమములో?

ప్రభురాత్రి భోజనంలో పాలుపుచ్చుకునే క్రమానికి సంబంధించి, ఒక ప్రశ్న రేకెత్తించబడింది: “రొట్టెయా లేక ద్రాక్షారసమా ఏది ముందు తీసికోవాలి?” రెండు సువార్త రచనలును, పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికయు రొట్టె మొదటిగా తీసికోవాలని, దాని తరువాత ద్రాక్షారసం తీసికోవాలని చెప్తున్నాయి (మత్తయి 26:26-28; మార్కు 14:22-24; 1 కొరింథీయులకు 11:23-25). లూకాయైతే మొదట గిన్నెను ప్రస్తావించి, తరువాత రొట్టె, ఆ తరువాత పాత్రను సూచించాడు (లూకా 22:17-20). లూకా సమాచారం తక్కినవాటినుండి, రెండు సాధ్యమైన హేతువులనుండి వ్యత్యాసంగా ఉన్నట్టుంది. పస్కాకు చివరిలో త్రాగిన పాత్రను లూకా ప్రస్తావించి, తరువాత ప్రభురాత్రి భోజన స్థాపనను రికార్డు చేసినట్టు కొందరు తలంచారు. మరొక అవకాశమేమంటే - యేసు మొదట పాత్రను యిచ్చారు కాని రొట్టెను తిని పాత్రయొక్క అర్థం వివరించిన తరువాతనే అపొస్తలులు పాత్రలోనిది త్రాగారు.

ఒకవేళ, జరిగింది రెండవ వివరణయేనేమో. పస్కా పండుగ యొక్క భాగంగా ద్రాక్షారసము త్రాగే ఏర్పాటు ఏమియు చేయబడలేదు. అంటే, పండుగ సమయంలో అపొస్తలులు ద్రాక్షల రసము త్రాగలేదని దాని అర్థం కాదు, అయితే పండుగలో భాగంగా పాత్రలోనిది త్రాగారనే దానిమీద సందేహం పడుతుంది. యేసు మొదటిగా ప్రస్తావించి నప్పుడు వారు వెంటనే పాత్రలోనిది త్రాగారని లూకా చెప్పలేదు. దానికి బదులు, యేసు ఒక పాత్రను ఎత్తికొని “... ఇకమీదట దేవుని రాజ్యము వచ్చువరకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పుచున్నాననెను” (లూకా 22:18). పాత్రకు సంబంధించి యేసు మాటల తరువాత, మత్తయి, మార్కులు ఆలాటి ప్రతిపాదననే ఉంచారు (మత్తయి 26:29; మార్కు 14:25). లూకాలో, ఆయన మొదట ప్రస్తావించినప్పుడు, యేసు పాత్రకొరకు రెండవమారు కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు. ఆయన రెండవసారి ప్రస్తావించినప్పుడు, పాత్రకొరకు రెండవమారు కృతజ్ఞతాస్తుతులు చెల్లించలేదు (లూకా 22:17-20). అపొస్తలులకు రొట్టె యిచ్చిన పిమ్మట, పాత్ర యివ్వక ముందు క్రీస్తు కృతజ్ఞతాస్తుతులు చెల్లించునట్టు మత్తయి, మార్కులు దాఖలు చేశారు.

లూకాలో పాత్ర మొదటిగా ప్రస్తావించబడినప్పుడు 22:17, అది "ఒక" పాత్ర అని పిలువబడింది; అయితే లూకా 22:20లో, ఒక "పాత్ర" అనడానికి బదులు "ఆ" ("the") పాత్ర అని పిలువబడింది. "ఆ" పాత్ర అని వ్యక్తపరచబడింది, ముందుగా ప్రస్తావింపబడిన "ఒక" పాత్రనే అది సూచిస్తూ ఉండాలి. యేసు "ఒక పాత్రను" ఎత్తికొన్నారు, తరువాత అదే పాత్రను పట్టుకొని "ఆ" పాత్ర అని పిలిచాడు.

మొదటి పాత్ర పస్కాలో భాగంగా లేకుండగనే లూకా వర్ణన మత్తయి, మార్కు మరియు 1 కొరింథీయులతో ఏకీభవిస్తుంది. లూకా యిచ్చిన కార్యముల వరుస ఈ క్రింది విధంగా ఉంది: యేసు పాత్ర తీసికొన్నారు, దానికొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు, దాని పంచుకోమని ఆయన తన అపొస్తలులకు చెప్పారు; అయితే అప్పుడు ఆయన దానిని వారికి అందించలేదు. అప్పుడాయన రొట్టె పట్టుకొని దానికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, వారికిచ్చి, దానిని తినుడని చెప్పెను. ఇది అయిన తరువాత, ఆయన పాత్ర ఎత్తుకొని దానిని వారికిచ్చి, అది ఆయన రక్తానికి ప్రాతినిధ్యం యిస్తున్నట్టు చెప్పారు. ఆయనను జ్ఞాపకము చేసికోటానికి దానిని త్రాగారు.

ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడానికి కార్యముల వరుస యిలా జరగాలి: ప్రజలకు దాన్ని పంపక ముందు రొట్టె కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. అటుపిమ్మట ద్రాక్షారసమునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని ప్రజలకు పంపించాలి.

## మనమెప్పుడు తిని, త్రాగాలి?

ప్రభురాత్రి భోజనము ఆచరించటానికి సంబంధించి అది ఆదివారము – వారములో మొదటి దినము (అపొస్తలుల కార్యములు 20:7), సబ్బాతు దినము తరువాత, ప్రభువు పునరుత్థానుడైన దినమున (మత్తయి 28:1; మార్కు 16:1, 2; లూకా 23:56బి–24:1) జరిగించినట్టు ఒకే బైబిలు రెఫరెన్సు సూచిస్తుంది. ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడానికి లేక వారి కానుకలు సమర్పించడానికి మరి యే యితర దినములోను క్రైస్తవులు కూడినట్టు బైబిల్లో ఏ రెఫరెన్సును సూచించదు (1 కొరింథీయులకు 16:2).

యేసును, పౌలును సబ్బాతు దినములో మాట్లాడినట్టు సూచించిన రెఫరెన్సులన్నీ (మత్తయి 12:9, 10; మార్కు 1:21; లూకా 4:16, 31; 13:10; అపొస్తలుల కార్యములు 13:14, 44; 16:13; 17:2; 18:4) క్రైస్తవులకు కాదు, యూదులతోనే చర్చ జరిగించినట్టు సూచిస్తాయి. యూదులు సబ్బాతు దినాన కూడుతారు కనుక, వారికి ప్రసంగించటానికి అదే మంచి సమయం.

ధర్మశాస్త్ర ప్రకారము సబ్బాతు దినము విశ్రాంతి దినముగా ఉపయోగించాలి (నిర్గమకాండము 31:14–16; ద్వితీయోపదేశకాండము 5:12–15). ఐగుప్తు దాస్యమునుండి దేవుడు ఇశ్రాయేలును విడిపించినదానికి ప్రత్యేకమైన జ్ఞాపకార్థ దినముగా అది ఆచరింపబడాలి (ద్వితీయోపదేశకాండము 5:15). అది ఆరాధన దినముగా ప్రత్యేకముగా ఉంచినట్లు ధర్మశాస్త్రంలో ఇశ్రాయేలీయులు ఎక్కడా ఆజ్ఞాపింపబడలేదు.

"విశ్రాంతి దినము పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము" (నిర్గమకాండము 20:8; ద్వితీయోపదేశకాండము 5:12 చూడు) అను ఆజ్ఞను బట్టి

ఆరాధించుటకు కూడవలెనని అందు గుప్తమైయున్నట్టు కొందరు తీర్మానించారు. "పరిశుద్ధముగానుంచమని" అనడంలో ఆరాధించుటకు కూడమని దాని అర్థం కాదు. ఏ పనియు చేయకుండ సాధారణమైన దినాలనుండి సబ్బాతు దినాన వేరుగా ఉంచమని దాని అర్థం. "విశ్రాంతిదినమున ఏ పనియు చేయక దాని ప్రతిష్ఠిత దినముగా నెంచి" మరియు "మీరు విశ్రాంతి దినమును ప్రతిష్ఠిత దినముగా నెంచి, ఆ దినమున బరువులు మోసికొనుచు యెరూషలేము గుమ్మములలో ప్రవేశింపకూడదని" యిర్మీయా ప్రజలకు జ్ఞాపకం చేసాడు (యిర్మీయా 17:24సి, 27ఎ). సబ్బాతు దినమున ఇశ్రాయేలు విశ్రమించాలని చెప్పబడిందే గాని సబ్బాతు దినము ఆరాధించ కూడుమని ఎక్కడను ఆజ్ఞాపింపబడలేదు.

అపొస్తలులు వెనువెంట వచ్చిన కాలము వారములో మొదటి దినమైన ఆదివారమున ప్రభురాత్రి భోజనము ఆచరించడం సంఘం యొక్క సార్వత్రిక అలవాటయ్యింది. పరిశుద్ధాత్మ వారిని సర్వసత్యములోనికి నడిపించినప్పుడు అపొస్తలులచే ఆదివారమనే దినము స్థాపించబడినట్టు యిది సూచిస్తుంది (యోహాను 16:13, 14). ఆత్మచే సహాయము చేయబడినవారై, యేసు వారికి ఏమి ఆజ్ఞాపించెనో వాటినన్నిటిని గైకొనవలెనని నూతనంగా మారినవారికి వారు బోధించారు (మత్తయి 28:19, 20).

పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి వచ్చిన తరువాత (అపొస్తలుల కార్యములు 2:1–4), వారు ప్రజలకు దేవుని వాక్యం బోధించారు. ఆది సంఘము అపొస్తలుల బోధయందు శ్రద్ధ నిలిపి కొనసాగించింది (అపొస్తలుల కార్యములు 2:42), అంటే అపొస్తలులు చనిపోయిన తరువాత వెనువెంటనే అపొస్తలుల దగ్గరనుండి నేర్చుకొన్నది సంఘం ఆచరింప కొనసాగించింది. స్థానిక సంఘములన్ని ప్రభురాత్రి భోజనము ఆచరించడానికి వారములో మొదటి దినం కూడుతూ వచ్చారు. దీనికి అర్థం ఏమైయుండాలంటే పాలుపొంపులు (పంచుకొనుటకు) పొందుటకు ఆదివారమున కూడమని అపొస్తలులు వారికి బోధించారు.

ప్రతి ఆదివారమున క్రైస్తవులు కూడారు. వారు కూడిన దాని యొక్క ఉద్దేశము ప్రభురాత్రి భోజనాన్ని తీసికోవటం. ప్రతి ఆదివారం చేయాలనేది అపొస్తలులచే స్థాపింపబడిన మాదిరియై ఉండాలి. మొదటి శతాబ్దం క్రైస్తవులు చేసినట్టు అపొస్తలుల బోధయందు నేడు కొనసాగింప కోరినవారు యేసును జ్ఞాపకం చేసికోవటానికి ప్రతి ఆదివారం ప్రభురాత్రి భోజనంలో పాలుపొందటానికి కూడాలి.

క్రైస్తవులు ప్రత్యేకంగా కూడుకొను దినం "ప్రభువు దినమని" పిలువబడింది. ఇది *he kuriake hemera* అనే గ్రీకు ప్రయోగము యొక్క తర్జుమా అయి ఉన్నది (ప్రకటన 1:10). అపొస్తలులను వెంటాడిన మనుషుల యొక్క రచనలలో ప్రతి ఆదివారముగా సూచించబడింది. ఈ ప్రయోగము "యెహోవా దినము" అనేదానికి వ్యత్యాసమయ్యింది (ఆ దినము శిక్షించుటకు లేక ప్రతిదండన చేయుటకు దేవుడు కార్యము చేయు దినమైయుంది). ఆదివారము "ప్రభువు దినమని" పిలువబడింది ఎందుకంటే ప్రభురాత్రి భోజనములో పాలుపొందుటయందు క్రైస్తవుడు యేసునకు గౌరవము ప్రదర్శించే ప్రత్యేక దినము ఆదివారమైయుంది.

హతసాక్షియైన జస్టిన్ (Justin Martyr) రచనలను ఆధారము చేసికొని వారములో మొదటి దినాన్ని "ఆదివారమని" రెండవ శతాబ్దమందే సూచించబడింది.[3] వారు ప్రార్థించుటకు, లేఖనాలు చదువుటకు, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందుటకు వారికి కలిగినదానిలోనుండి యిచ్చుటకు వారా దినాన కూడేవారు. "పట్టణంలో గాని లేక పల్లెసీమలో గాని నివసించేవారందరు ఆదివారమని పిలువబడే ఆ దినాన వారందరు ఒకే స్థలానికి కూడి వచ్చేవారు" అని జస్టిన్ వ్రాసాడు.[4]

యేసు శ్రమలను, పునరుత్థానాన్ని జ్ఞాపకం చేసికొనటానికి గాను కూడుటకు క్రైస్తవులకు వారములో మొదటి దినము ఆదివారమనే ప్రత్యేక దినము అనే సత్యాన్ని తరువాత రచయితలు దృఢపరిచారు. అప్పటినుండి ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించటానికి వారములో మొదటి దినమైన ప్రతి ఆదివారమున క్రైస్తవులు కూడేవారు. వారు ఇతర సమయాల్లో కూడారు, కాని ప్రభురాత్రి భోజనంలో వారు పాల్గొన్నది ఆదివారమే – ప్రభువు దినం, ఆయన దినం – ఎందుకంటే ఆ దినమున మానవజాతి పక్షంగా మరణాన్ని ఆయన విజయోత్సవంగా గెలిచాడు.

## సంగ్రహం

రొట్టెను తిని ద్రాక్షారసము త్రాగుటవలన యేసును జ్ఞాపకం చేసికొంటానికి కూడుకొనే ప్రత్యేకమైన దినం క్రైస్తవులకుంది. వారములో మొదటి దినమైన ప్రతి ఆదివారము దీన్ని మనం చేయాలి. మన పాపములకు క్షమాపణ కలుగునట్లు మరియు పరలోకము నందు ఆయనతో నిత్య జీవముండునట్లు ఎవరు మనకొరకు శ్రమపడ్డారో ఆయన యెడల మనము భయభక్తులు కనుపరచి ఈ విధముగా ఆయనను ఘనపరతుము. యేసును జ్ఞాపకం చేసికొనటానికిని, ఆయన వచ్చువరకు ఆయన మరణాన్ని ప్రచురించటానికిని ఇది సరళమైన మరియు రమ్యమైన మార్గమైయుంది.

సూచనలు

[1]*The Greek-English New Testament,* Revelation 1:10 (New York: Iversen-Norman Associates, 1975), 725. [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 989. [3]Justin Martyr *Dialogue* 41.4. [4]Justin Martyr *Apology* 67.1.

---

**ప్ర: క్షమాపణ కొరకు మనం తిని, త్రాగవచ్చా?**

**జ:** ప్రభురాత్రి భోజనం చేయడంలో పాపాలు క్షమింపబడతాయని అటు కథోలిక్కులు, యిటు లూథరన్స్ నమ్ముతారు. ఆ భోజనం చేయడం యొక్క ఉద్దేశం, క్రీస్తువారి ప్రకారం, క్షమాపణకు కాదు, కాని ఆయననూ, మన పాపముల కొరకైన ఆయన మరణాన్నీ జ్ఞాపకం చేసికొనడమైయుంది (1 కొరింథీయులకు 11:24, 25).